తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
28 జూన్ 2024
పేజీలు : 08
Follow :

# ప్రైవేటు దోపిడీ

- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు
- ప్రభుత్వాధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానం..!!!
- ఏంటని అడిగిన వారికి తాయిలాలు ముట్టజేత



జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలు కొత్త దందాకు తెరలేపాయి. ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులను చాలా రకాలుగా దోచుకుంటున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు ట్యూషన్ల పేరిట అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక్కో సబ్జెక్టుకు వేల రూపాయల్లో వసూలు చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

మిగతా 2లో..

## సీతారామ ఎత్తిపోతల పథకం
# ట్రయల్ రన్ సక్సెస్
### హర్షం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల



**కొత్తగూడెం,జూన్ 27(జనంసాక్షి)** ఈ ఆగస్టు మాసంలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గురువారం అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు వద్ద పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంప్ హౌస్ ద్వారా 1500 క్యూసెక్కుల నీరు విడుదల చేయనున్నామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 4 పంపుల ద్వారా 104 కిలో మీటర్ల నీటి సరఫరాకు ప్రధాన కాలువ పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ కాలువకు ఏన్కూరు వద్ద నాగార్జునసాగర్ కాలువకు అనుసంధానం చేయనున్నామని తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 1.20 లక్షల ఎకరాలకు మొదటి విడతగా సాగునీటిని అందించనున్న ట్లు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో విడతల వారీగా సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలోని 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్లు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సహకరించండి

- పారిశ్రామిక పురోభివృద్ధికి తోడ్పాటివ్వండి
- మౌళిక సదుపాయల, మానవ వనరుల అభివృద్ధి మీ బాధ్యతే:ఎంఎల్ఎ కూనంనేని




**కొత్తగూడెం, జూన్ 27(జనంసాక్షి ):** భద్రాద్రి కొత్తగూడెం ఎంతో చైతన్య వంతమైన జిల్లా అని, ఈ జిల్లాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేసి సహకరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గత పాలకుల చేతిలో ఘోరంగా దెబ్బతిన్న ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏరికోరి తెచ్చుకున్నారని, ఈ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు కోర్కెల మేరకు పనిచేయాలని కోరారు. జిల్లా అన్ని రంగాల్లో పూర్తిగా అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వం చొరవ చూపి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాల్సిన వసరం ఉందన్నారు. కొత్తగూడెం-పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఇలా చేయడం ద్వారా ప్రజలు మేలు చేకూరడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పాల్వంచ కేంద్రంలో 800 మె.వాట్ల విద్యుత్ ఉత్పత్తిని




## నల్లగొండ ప్రభుత్వ వైద్యశాలలో
# వైద్యుల నిరసన
### వైద్యులు,సిబ్బంది నిరసన పై కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వివరణ

నల్లగొండ బ్యూరో, జూన్ 27, (జనం సాక్షి) నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేసేందుకు జిల్లా అధికారులకు అధికారం లేదని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి మాత్రమే తనిఖీ చేయాలని, జిల్లా ఆస్పత్రిని జిల్లా అధికారులు తనిఖీ చేసే విధంగా జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని,ఆసుపత్రిలో

మిగతా 2లో..




# జిల్లా అభివృద్ధికి సహకరించండి

ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం, పాల్వంచలలో నెలకొన్న సర్వే నెంబర్ల సమస్యకు పరిష్కారం చూపాలని, సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెంకు ఎలాంటి ఉపయోగం లేదని, దీనిని ఇరిగేషన్ మంత్రికి కూడా వివరించామని, ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలలు ఈ జిల్లాలోని భూములను కూడా తడిపేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలని, దీనిపై తమకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. అదే విధంగా సింగరేణి బొగ్గు గనులు, అనేక పరిశ్రమలు ఉన్న ఈ జిల్లాలో ఐటి హబ్ అవసరం ఎంతైనా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకోవాలని, ఐటి హాబ్ ఏర్పాటుకు సింగరేణితో చర్చిస్తే సమస్య తీరుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి రోడ్ల సమస్యలు తీరడం లేదని, బైపాస్ రోడ్లు ఏర్పాటు చేయం ద్వారా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని, ప్రస్తుతం చిన్నపాటి ట్రాఫిక్ సమస్య తలెత్తినా గంటలకొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయని, వేదికపై ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆర్అండ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని, మానవ వనరుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దీంతో స్పందించిన భట్టి అన్ని విధాలుగా, అన్నిరంగాల్లో ఈ జిల్లా ముందంజలో ఉండే విధంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు డా.తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు దోపిడీ

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు



మునగాల, జూన్ 27(జనంసాక్షి):
ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పుస్తకాలు అమ్మడం నేరం. విద్యాహక్కు చట్ట ప్రకారం పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఇష్టారాజ్యంగా విద్యార్థులకు అధిక రేట్లలో పుస్తకాల విక్రయాలు జరిపిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రభుత్వ అధికారుల యొక్క అండదండలతోనే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా పుస్తకాల విక్రయాలు జరుపుతున్నారని మండలంలో ప్రజలనుండి వస్తున్న వినికిడి. ఒకవేళ ఎవరైనా విద్యార్థి సంఘాల నాయకులు ఇదేంటని ప్రశ్నిస్తే వారికి తగినంత తాయిలాలు ముట్టజెప్పి వారిని కూడా కంట్రోల్ చేస్తున్నట్లు తగిన సమాచారం. ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే వివిధ రకాల రకాల పుస్తకాలకు సంబంధించిన పబ్లికేషన్స్ వారు కొన్ని వందల సంఖ్యలో పుస్తకాలు ఆయా ప్రైవేట్ పాఠశాలలకు పంపినట్లు సమాచారం. అకస్మాత్తుగా ఎవరైనా ప్రభుత్వాధికారులు తనిఖీ పేరుతో వచ్చినప్పుడు వారికి కూడా ఏదో ఒక విధంగా తాయిలాలు ముట్టజెప్పి వారిని కూడా మౌనంగా వెనక్కి పంపిస్తున్నట్లు ప్రజలలో గుసగుస వినపడుతుంది. నర్సరీ, యూకేజీ మొదలు పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులే కాకుండా స్టేషనరీ, యూనిఫాంలు కూడా పాఠశాల ఆవరణలోనే విక్రయిస్తున్నారు. మరికొన్ని పాఠశాలల యాజమాన్యాలు సమీపంలో గదులను అద్దెకు తీసుకుని పుస్తకాల దందా సాగిస్తున్నారు. ఏటా ఇదే తంతు జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన సందర్భాల్లో తనిఖీలు చేసి నామమాత్ర చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు షరామామూలే అన్నచందంగా దందా సాగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ విక్రయించవద్దు. కానీ, నో ప్రాఫిట్%-%నో లాస్ నిబంధన సాకుతో పాఠశాలల ఆవరణలోనే కొన్ని యాజమాన్యాలు తమ పాఠశాలల పేరు ముద్రించిన పాఠ్య, నోటు పుస్తకాలు విక్రయిస్తున్నాయి. నర్సరీ, యూకేజీ మొదలు పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులే కాకుండా స్టేషనరీ, యూనిఫాంలు కూడా పాఠశాల ఆవరణలోనే విక్రయిస్తున్నారు. మరికొన్ని పాఠశాలల యాజమాన్యాలు సమీపంలో గదులను అద్దెకు తీసుకుని పుస్తకాల దందా సాగిస్తున్నారు. ఏటా ఇదే తంతు జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన సందర్భాల్లో తనిఖీలు చేసి నామమాత్ర చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు షరామామూలే అన్నచందంగా దందా సాగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ విక్రయించవద్దు. కానీ, నో ప్రాఫిట్%-%నో లాస్ నిబంధన సాకుతో పాఠశాలల ఆవరణలోనే కొన్ని యాజమాన్యాలు తమ పాఠశాలల పేరు ముద్రించిన పాఠ్య, నోటు పుస్తకాలు విక్రయిస్తున్నాయి.

### ఇష్టారాజ్యంగా దోపిడి

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ విక్రయాలతో పాటు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారు. అధిక ఫీజులకు తోడు అడ్మిషన్ ఫీజును పాఠశాలల యాజమాన్యాలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. ఈ విషయం బహిరంగ రహస్యమే అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదుకు వెనుకాడుతుండడంతో ఇదే అలుసుగా భావిస్తున్న యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల వ్యాపారం చేస్తున్నాయి. ప్రతి ఏటా విద్యార్థి సంఘాలు ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల విక్రయం, అధిక ఫీజుల వసూలుపై ఆందోళన చేపడుతున్నా గాని పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలు పాటించేలా చూడాలని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండలంలోని ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో ఇంత యదేచ్ఛగా జరుగుతున్న పుస్తకాల విక్రయాలను అడ్డుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# నల్లగొండ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల నిరసన

## వైద్యులు,సిబ్బంది నిరసన పై కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వివరణ

ఇతర శాఖ అధికారుల జోక్యం తమపై వద్దని గురువారం జిల్లా ఆస్పత్రి ఆవరణలో డాక్టర్లు, అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది, నర్సులు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ సి.నారాయణరెడ్డి తక్షణమే స్పందించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్రను ఈ విషయంపై తక్షణమే ఆసుపత్రిని సందర్శించి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు,ప్రొఫెసర్లు విభాగాల అధిపతులతో మాట్లాడుతూ ప్రధానాస్పత్రిలో శానిటేషన్,టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సేవల పై మాత్రమే జిల్లా అధికారులు పరిశీలన చేసి సమాచారం ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని,అంతేకానీ డాక్టర్లు, ప్రొఫెసర్ల పనితీరు వారి వృత్తి పై కాదని,అలాగే వారి పై ఎలాంటి నియంత్రణ అధికారాలు ఇవ్వలేదని స్పష్టం ఆయన చేశారు.ఓపి,స్పెషాలిటీ వార్డులకు సంబంధించి డాక్టర్ల హాజరు రిజిస్టర్ల పరిశీలన మాత్రమే చేయమని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగిందని,డాక్టర్లకు సంబంధించి వారి వృత్తికి సంబంధించి వారిపై ఎలాంటి ప్రశ్నలు అడగడం,లేదా ఇతర నియంత్రణకు ఎవరికి అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు.జిల్లా అధికారులు ఆసుపత్రిని సందర్శించిన సమయంలో వైద్యుల హాజరు పట్టికను మాత్రమే చూస్తారని, ముఖ్యంగా పరిపాలనలో అంతర్భాగమైన అన్ని విభాగాలలో,వార్డులలో పారిశుద్ధ్యం సరిగా ఉన్నది లేనిది అన్నిటిని పరిశీలించి నివేదిక ఇస్తారని తెలిపారు.

అలాగే రేడియాలజీకి సంబంధించి ఎక్స్ రే,అల్ట్రా సౌండ్ స్కానింగ్,సిటి స్కానింగ్, ఈసీజీ యూనిట్ లను పరిశీలించి ఆరోజు అప్పటివరకు ఎంతమందికి సేవలు అందించడం జరిగింది, అక్కడ ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని పరిశీలించి కలెక్టర్ కు నివేదిస్తారని పేర్కొన్నారు.డయాగ్నస్టిక్ సంబంధించి ఆరోజుజిల్లా అధికారి జిల్లా ఆస్పత్రిని సందేశించే సమయానికి ఎన్ని టెస్టులు చేయాలి,ఆ సమయానికి ఎన్ని జరిగాయో పరిశీలిస్తారే తప్ప, ఎవరిని ప్రశ్నించడం జరగదని పేర్కొన్నారు.ముందు వచ్చిన వారికి ముందు సేవలు అందిస్తున్నది లేనిది పరిశీలిస్తారని తెలిపారు.అలాగే రోగుల భోజనం సంబంధించి వంటగది శుభ్రంగా ఉందా లేదా? భోజనశాల శుభ్రంగా ఉన్నది లేనిది పరిశీలిస్తారని, భోజనానికి వాడుతున్న కిరాణా సామాగ్రి, కూరగాయలు, పప్పు దినుసులు వంటివి తాజాగా ఉన్నది లేనిది, నిలువ ఉన్నవాటిని వాడుతున్నది లేనిది తనిఖీ సందర్భంగా జిల్లా అధికారులు పరిశీలించి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

అలాగే ముఖ్యమైన వార్డులలో పారిశుద్ధ్యం సరిగా ఉన్నది లేనిది, రోగులకు సంతృప్తికరంగా ఉన్నది లేనిది ,ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే పరిశీలించి జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తారని పేర్కొన్నారు.ఓపిలో ఆరోజు అప్పటివరకు ఎంతమంది వచ్చారు.డాక్టర్లు వారిని చూసి పంపడానికి ఎంత సమయం తీసుకుంటున్నది,అవసరమైన రోగులకు వీల్ చైర్లు, స్ట్రేచర్ వంటివి ఏర్పాటు చేసేందుకు సిబ్బంది సహాయకుల పనితీరును మాత్రమే పరిశీలించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నదే జిల్లా యంత్రాంగం తపన అని,అందుకుగాను సౌకర్యాల కల్పన ,మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా అధికారులను పరిశీలనకు నియమించడం జరిగిందని స్పష్టం చేశారు.జిల్లా అధికారులకు ఇచ్చిన ఉత్తర్వులు సైతం కేవలం వీటన్నిటి పై పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ప్రొఫార్మా డిజైన్ చేసి చెక్ లిస్ట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.డాక్టర్ల గదులు వారి సేవలపై ఎలాంటి తనిఖీ ఉండదని ఆయన స్పష్టం చేశారు హాజరు విషయం తప్ప డాక్టర్స్ పై తనిఖీకి ఉత్తర్వులలో ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ వెల్లడించారు.హాస్పిటల్లో అందరికీ ఉపయోగపడేలా జిల్లా యంత్రాంగానికి అవసరమన్న ఉద్దేశంతోనే జిల్లా అధికారుల సహాయాన్ని తీసుకోవడం జరిగిందని, డాక్టర్లకు సంబంధించి వారి పనితీరు మరియు వారి వృత్తిపరమైన విషయాలలో జోక్యానికి సంబంధించి ఎలాంటి అజమాయిషి చేయడం లేదని వెల్లడించారు.ఈ విషయాలన్నీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆసుపత్రి డాక్టర్లు, పర్యవేక్షకులు,డిసిహెచ్ఎస్ అందరి సమక్షంలోని తెలియజేయడం జరిగింది.

ఈనెల 21న జిల్లా కలెక్టర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్,డిఎం అండ్ హెచ్ ఓ,డి సి హెచ్ ఎస్, డాక్టర్లు,ప్రొఫెసర్లు, వివిధ విభాగాల అధిపతులతో ప్రభుత్వ ప్రధానాస్పత్రి పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో సౌకర్యాల కల్పనతో పాటు, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ప్రతిరోజు ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణ కు నియమిస్తే ప్రజలకు మంచి సేవలు అందించవచ్చు అని నిర్ణయించడం జరిగిందని,ఆరోజు ఈ విషయంపై డాక్టర్లు కానీ, ప్రొఫెసర్లు కానీ,అదేవిధంగా విభాగాల అధిపతులు సైతం ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తెలిపారు.

# విద్యారంగాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలి..

## అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలి..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి..

మధిర ఆర్.సి జూన్ 27. (జనంసాక్షి)
టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాయపట్నం నందు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కస్తూరిబాయి పదవీ విరమణ సందర్భంగా స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ నందు గురువారం ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి నాగూర్ వలీ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కస్తూరిబాయి గారి సేవలను కొనియాడారు. చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, అంతరాలు తొలగిపోతాయని, ప్రభుత్వ బడులను కాపోడుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అంతరాలు లేని విద్య అందరికీ అందించాలని కోరారు. విద్య ర్యాంకుల కోసం కాదని మంచి సమాజాన్ని నిర్మించడానికని తెలియజేశారు. అందరూ ఒక దగ్గర చదువుకోవాలని, చదువులో అంతరాలు పోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బడులను నిలబెట్టుకోవాలని సూచించారు. కస్తూరిబాయి 35 సంవత్సరాల పాటు అనేక వందల మంది విద్యార్థులను తీర్చిదిద్దారని వీరిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ బడులలో కెజి తరగతులు ప్రారంభించాలని,సర్వీస్ పర్షన్స్ ను నియమించాలని, మిగిలిన ఖాళీలకు పదోన్నతులు నిర్వహించాలని,పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని , జిల్లా







# సాయిబాబా ఆలయంలో భక్తులకు అన్నదానం

కల్లూరు జూన్ 27(జనం సాక్షి)
కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలోకల్లూరు పట్టణంలో గల శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరం లో గురువారం సుమారు 400 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచి ఆధ్యాత్మిక భక్తి భావంతో మెలిగే వాడినని, కల్లూరు లోని సాయిబాబా ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా భక్తులు దాతలు అందించిన విరాళాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుసుకొని తన వంతుగా పేదలకు , భక్తులకు అన్నదానం చేయాలని సంకల్పంతో పూర్తిస్థాయిలో అన్నదానం కోసం అయ్యే ఖర్చును తానే స్వయంగా విరాళంగా అందించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయిబాబా సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.సాయినాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొలుత షిరిడి సాయి రామ ధ్యాన మందిరంలో ఆలయ అర్చకులు ఎలమంచిలి మధుసూదనా శర్మ ఆధ్వర్యంలో అంకిరెడ్డి సుధీర్ రెడ్డి సాయిబాబాకు ,అష్టోత్తర శతనామావళి తో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆలయ నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో అంకిరెడ్డి సుధీర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ నిర్వాహ కమిటీ ప్రధాన కార్యదర్శి కొప్పరపు బలరాం, ట్రెజరర్ గూగు లోతు బావాజీ, కార్యవర్గ సభ్యులు గార్లపాటి శ్రీనివాసరావు గార్లపాటి హరి బొగ్గవరపు మురళీకృష్ణ, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత

### సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

Registration:

For Registration:

ఖమ్మం, కూసుమంచి, జూన్ 27 (జనంసాక్షి) నేడు కూసుమంచి మండలం పాలేరులోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో చేపట్టే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర యువజన సర్వీసులు, టిజి ఎస్ టిఇపి, హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10.00 గంటల నుండి జాబ్ మేళా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫార్మా, ఐటి, మార్కెటింగ్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, కాల్ సెంటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అడ్మినిస్ట్రేషన్, రియల్ ఎస్టేట్, రిటైల్, హౌజ్ కీపింగ్, స్టోర్ మేనేజర్, డెలివరీ బాయ్, వెల్డర్, ఫిట్టర్, చెఫ్, డ్రైవర్ మున్నగు విభాగాల్లో ఏమీ చదువుకొనని వారు మొదలుకొని పీజీ అర్హతలు కలిగిన యువతీ యువకులు ఇట్టి జాబ్ మేళా లో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. ప్రాముఖ్యత జలిగిన 65 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని, నిరుద్యోగ యువత ఉపాధికి ఇది సువర్ణావకాశమని అదనపు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు %https://forms.gle/aWH1uo5poS6RrT3D%6 లింక్ ద్వారా కాని లేదా క్రింద ఫోటోలోని క్యూఆర్ కోడ్ ను కానీ స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్లు 88867 11991, 9642333668 లను సంప్రదించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆగని భూ దందా

## మారని అధికారుల వైఖరి

### నాగమణి ఇందిరమ్మ ఇల్లు పై తహసిల్దార్ నిర్లక్ష్యం

### ఉన్నతాధికారులందరికి ఫిర్యాదు లభించని పరిష్కారం



ఖమ్మంటౌన్, జూన్27(జనంసాక్షి)
గత ప్రభుత్వ హాయంలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో జరిగిన భూ దందా, ఈ విషయంలో జరిగిన అరెస్టులు , పద్ద శిక్షలు ఎలాంటి ప్రభావం చూపటం లేదని అధికారుల మారని వైఖరి స్పష్టం చేస్తోంది ద ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే వి కృష్ణా రావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక , హీరో నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో బాధితురాలు నాగమణి రఘునాథ పాలెం తహసీల్దార్ విల్సన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హాయంలో బాధితురాలు నాగమణి కి ఇందిరమ్మ గృహం మంజూరు అయింది. ఆర్థిక కారణాల దృష్ట్యా తనకు వచ్చిన స్థలంలో బేస్మెంట్ స్థాయి లో నిర్మాణం పూర్తి చేసుకోగా ఆ స్థలంలోనే ఆ బేస్మెంట్ల మీదనే మరొకరు ఇంటి నిర్మాణం పూర్తి చేసుక్కున్నారని విమర్శించారు. పువ్వాడ ఉదయ నగర్ పంచాయతీలో ఈ సంఘటన జరిగిందని పేర్కొన్నారు. అక్కడి సర్పంచ్ స్వయాన అన్న తన కూతురి కీ నాగమణికి వచ్చిన ఇందిరమ్మ ఇంటి స్థలంలోనే ఇల్లు కట్టడం దారుణం అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో సహా ఉన్నతాధికారులు అందరికీ ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ విషయంపై రఘునాథపాలెం తహసీల్దార్ విల్సన్ అలాంటి విచారం చేపట్టకుండా , బాధితురాలికి న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పువ్వాడ ఉదయ్ నగర్ పంచాయతీలో జరిగిన భూ దందా గురించి అనేక పత్రికలలో విస్తృతంగా కథనాలు వచ్చినప్పటికీ జిల్లా ఉన్నతాధి కారులు దృష్టి సారించకపోవడం విచారక రమన్నారు. ఇప్పటికైనా బాధితురాలు నాగమణికి న్యాయం చేయాలని లేని పక్షంలో తాము ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య భూక్య ఉపేంద్రబాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , కార్యదర్శి జయ , ఉపాధ్యక్షురాలు స్పందన , నాయకులు జ్యోతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు రవీందర్ నాయక్, పెళ్లూరి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# విశ్వహిందూ పరిషత్ నూతన అధ్యక్షులుగా బొడ్డు కృష్ణయ్య



కల్లూరు జూన్ 27 (జనం సాక్షి)
కల్లూరు మండలం విశ్వ హిందూ పరిషత్ నూతన కమిటీ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన బొడ్డు కృష్ణయ్య ఎన్నికయ్యారు. స్థానిక సంతాన వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో గురువారం విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బజరంగ్ దళ్ రాష్ట్ర నాయకులు శివరాం, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి బి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కల్లూరు మండల విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గాన్ని నియమించారు. కల్లూరు మండల నూతన అధ్యక్షులుగా :బొడ్డు కృష్ణయ్య కార్యదర్శిగా: మిట్టపల్లి జగదీష్ గౌరవ అధ్యక్షులుగా: సౌమిత్రి రామాచార్యులు, చక్రవర్తుల. రామానుజాచార్యులు ఉపాధ్యక్షులుగా పివి సత్యనారాయణ రెడ్డి ,పానుగంటి కృష్ణ , మల్లాది బసవయ్య ,కార్యదర్శిగా పెండ్రా నరసింహ. సహాయ కార్యదర్శులు –: బొడ్డు కృష్ణ, పిచ్చయ్య, శీలం రామకృష్ణ, ఎనుముల రాంబాబు, తమ్మినేని దుర్గారావు, దేవినేని నాగేశ్వరరావు. బజరంగ్ దళ్ సంయోజక్ –: బందెల రాజా. సహ సంయోజక్ –: రామిశెట్టి రామకృష్ణ, దేవల్ల రాము, చింతలపూడి కృష్ణ. ముప్పిడి వంశీ. దుర్గా వాహిని కార్యదర్శి ప్రముఖ్ –: జెల్లా శ్రీలత. ఉప కార్యదర్శి ప్రముఖ్ –: నూకల అనూష. మాతృ శక్తి కార్యదర్శి ప్రముఖ్ –: నాణెంకాల కస్తూరి. ఉప కార్యదర్శి ప్రముఖ్ –: ఇల్లూరి దుర్గ ముప్పిడి రజిని ,కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ దాస్ మోహన్ దాస్.తదితరులను ఎంపిక చేశారు.

### హెచ్.సి.యు.లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై పెట్టిన

# అక్రమ కేసులు, అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి..

**సమస్యలపై ప్రశ్నిస్తే వెలివేస్తారా?**

**సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు**

ఖమ్మంటౌన్, జూన్27(జనంసాక్షి)

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్.సి.యు.) లో ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను, విధించిన సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేయాలని, వైస్ - ఛాన్సలర్ నియంతృత్వ పోకడలతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని తక్షణమే వి.సి. తీసుకున్న నిర్ణయ వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ అధ్యక్షతన జరిగిన నిరసన సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ విద్యార్థులు హక్కులు తెలియజేయడానికి విద్యార్థులు ఎన్నుకున్న యూనివర్శిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అతీక్ అహ్మద్, మరియు ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపా జార్జ్ వీరితో పాటు మరో 08 మంది విద్యార్థులు 6 నెలలు సస్పెన్షన్, పదివేల రూపాయలు ఫైన్ విధించడం అడ్మిన్ చర్యలు విద్యార్థుల చదువులకు నష్టం కల్గించే చర్యలు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. సస్పెన్షన్ చేసిన విద్యార్థులు అట్టడుగున ఉన్న నిరుపేద సామాజిక నేపథ్యం ఉన్న కుటుంబాల నుండి వచ్చిన వారని ,విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న విద్యార్థులను సస్పెన్షన్ చేయడం కాకుండా, వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ యూనివర్శిటీలో 8 యేండ్లు క్రితం రోహిత్ వేముల కూడా ఇదే రకంగా సస్పెన్షన్ గురి చేసి హత్య చేసిందని తెలిపారు. తక్షణమే విద్యార్థులపై విధించిన సస్పెన్షన్ రద్దు చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని, ఛలో హెచ్.సి.యు. కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ మాట్లడుతూ హైదరాబాద్ యూనివర్శిటీ విద్యార్థి నాయకులపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి న్యాయం చేయాలని, వారికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాజు, వెంకటేష్, సహాయ కార్యదర్శి సి.హెచ్.వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు పి.నాగరాజు, వరుణ్, ఉమేష్, హారీష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## ఏఐకేఎంఎస్ రాష్ట్ర కౌన్సిల్ ని జయప్రదం చేయండి

టేకులపల్లి,జూన్ 27 (జనం సాక్షి):

ఈనెల 30న మహబూబాబాద్ పట్టణంలో జరుగు అఖిల భారత రైతుకూలీ సంఘం ( ఏఐకేఎంఎస్ ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం టేకులపల్లి మండల కేంద్రంలో గోడ పత్రికలని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బాణోత్ ఊక్లా, రాష్ట్ర నాయకులు ఉప్పరబోయిన రాంమూర్తి లు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి దక్కాలని సాగిన నక్సల్‌బరి శ్రీకాకుళ నేటికీ కొనసాగుతున్న గోదావరిలో ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో అఖిల భారత రైతు కూలీ సంఘం ఐదు దశాబ్దాల నుండి రైతు పంటకు గిట్టుబాటు ధర దక్కాలని, రైతాంగ సమస్యలైన నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అరికట్టాలని వివిధ కారణాల వలన పంట నష్టపోయిన, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల సమస్యలపై, పెరిగిన యాంత్రికరణ వలన జీవనోపాధి దెబ్బతింటున్నా వ్యవసాయ కూలీలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, గత బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీ రైతుల పోరాటానికి భావంగా నిలిచి, దేశస్థాయిలో ఏర్పడిన ఏఐకేసిసి లో భాగస్వామిగా ఉంటూ తమ పూర్తి మద్దతును తెలియజేసిందని, ఇదే క్రమంలో మూడవసారి ఎన్.డి.ఏ కూటమి పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తక్షణం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసాను అమలు చేయాలని వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గత ఉద్యమాలను సమీక్ష సమీక్షించుకుంటూ భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకునేందుకు జూన్ 30న మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కౌన్సిల్ కి అన్ని వర్గాల ప్రజలు తమ పూర్తి మద్దతును తెలియజేయాలని కోరుతున్నట్టు వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనక రామస్వామి, మాలోత్ వసంతరావు, గుగులోత్ చందర్, భూక్య సమాన్, బాణోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగా సమస్యలు పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల. ఆజాద్

ఖమ్మం ఆర్సి,జూన్27 (జనంసాక్షి)

ప్రభుత్వ విద్యాసంస్థలను నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపించడం లేదని స్థానిక ఎస్సార్ .అండ్ బి.జీ. యన్.ఆర్ కాలేజీలో ఎర్పట్ చేసిన ముఖ్యుల సమావేశంలో పి.డి .ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వం వసతి గృహాలలో పాఠశాలలో కళాశాలలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించినటువంటి దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. గత విద్యాసంస్థల ప్రారంభం కంటే ముందుగానే ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఒక్క అడుగు వేయలేదన్నారు. ముఖ్యమంత్రి గారు విద్యారంగ బలోపేతం కోసం విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ కనీసం నేడు విద్యాశాఖ మంత్రి కూడా నియమించలేదన్నారు తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాల సమస్యలు పరిష్కరించడం కోసం పిడిఎస్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల కళాశాల మరియు వసతి గృహాలు సర్వేలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్ర్యమంలో పి. డి. ఏస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ కాలేజీ నాయకులు వినయ్, నరేంద్, శ్రీను, విష్ణు, పృథ్వీ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు...




## జి.యం జాన్ ఆనంద్ చేతుల మీదుగా ఒప్పంద కార్మికులకు సి.ఎం. పి ఎఫ్ పాస్ పుస్తకాల అందజేత..

ఇల్లందు, జూన్ 27 (జనం సాక్షి న్యూస్)

ఈ గురువారం రోజు సింగరేనీ జిఎం కార్యాలయము నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఇల్లందు ఏరియాలో పనిచేయుచున్న ఒప్పంద కార్మికుల 2021 సంవత్సరం వరకు జమ అయిన డబ్బులకు సంబంధించిన మొత్తం సీ.ఎం. పి.ఎఫ్ పాసు పుస్తకాలు జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒప్పంద కార్మికులు అందరూ కూడా సీఎం పిఎఫ్ కట్టింగ్ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ఉపయోగాలు గురించి జిఎం గారు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం మల్లయ్య, ఏజీఎం ఈ అండ్ ఎం ఆర్ వి నరసింహారాజు, డీజీఎం పర్సనల్ మోహన్ రావు, డీజీఎం సివిల్ రవికుమార్ యూనియన్ నాయకులు లచ్చిరాం, యాదగిరి మరియు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

కల్లూరు, జూన్ 27(జనం సాక్షి)

కల్లూరు పట్టణానికి చెందిన కోపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. సమాచారం అందుకున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ గురువారంఆ కుటుంబాన్ని సందర్శించి గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకిరెడ్డి సుధీర్ రెడ్డి గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పెద్ద బోయిన దుర్గాప్రసాద్, ఎంపీటీసీలు కొండూరు కిరణ్ కుమార్, మాదిరాజు లక్ష్మణరావు, ఎస్.కె రసూల్, దామాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్మింగ్ లో త్రివేణి విద్యార్థి ప్రతిభ

కొత్తగూడెం, జూన్27(జనంసాక్షి)

ఈ నెల 22, 23 తేదీలలో హైదరాబాద్ లో రాష్ట్రస్థాయిలో 'ఆక్వాటిక్ ఫినామిన' సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్-2024, అండర్ 15 విభాగంలో స్థానిక లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వి. సాయి శ్రీహిత్ రెండవ స్థానం సాధించి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి జగదీశ్, సి ఆర్ ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, వైవి సురేష్, వైస్ ప్రిన్సిపల్ సౌజన్య మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అండర్ - 10 జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్ రన్నరప్ గా శర్వాన్

మునగాల, జూన్ 27(జనంసాక్షి):

కోదాడలో జరిగిన మేకల అభినవ్ స్మారక అండర్ - 10 జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్ లో మునగాల మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి లింగయ్య నాగేంద్ర కుమారుడు జిల్లేపల్లి శర్వాన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంటులో గురువారం ద్వితీయ బహుమతి విజేతగా నిలిచారు. టోర్నమెంట్ నిర్వాహకుల చేతుల మీదుగా ద్వితీయ బహుమతి, మెమొంటో శర్వాన్ అనుకున్నాడు. జిల్లేపల్లి శర్వాన్ కోదాడలోని తేజ టాలెంట్ స్కూల్లో 4వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. జిల్లాస్థాయి చెస్ పోటీలో విజయం సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.



## 15 సంవత్సరాల తర్వాత ఖమ్మంలో

# సిపిఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు

### హాజరు కానున్న నారాయణ, అజీజ్ పాషా, చాడ, కూనంనేని



ఖమ్మం బ్యూరో,జూన్27(జనంసాక్షి)
భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశాలు శుక్రవారం ఖమ్మంలో ప్రారంభం కానున్నాయి.15 ఏళ్ల తర్వాత జరుగుతున్న సమావేశాలకు ఖమ్మం జిల్లా సమితి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. 2009 నవంబరు 8, 9, 10 తేదీల్లో చివరి రాష్ట్ర స్థాయి సమితి సమావేశాలు జరిగాయి. ఆ తర్వాత మరల రాష్ట్ర సమితి సమావేశాలకు ఖమ్మం వేదిక కానుంది. 28 ఉదయం 10 గంటలకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం స్థానిక గిరి ప్రసాద్ భవన్లో ప్రారంభం కానుంది. కార్యదర్శి వర్గ సమావేశ అనంతరం కార్యవర్గ సమావేశం జరుగుతుంది. 29, 30 తేదీలలో రాష్ట్ర సమితి సమావేశాలుజాతీయ కార్యవర్గ సభ్యులు అజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరుఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, కానున్నారు. సమావేశానికి సంబంధించి జిల్లా కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. నాయకులకు స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చే రాష్ట్ర సమితి సభ్యులకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశాల్లో రూపొందించనున్నారు.ముఖ్యంగా పార్టీ విస్తరణ ప్రచార ఆందోళనల పై దృష్టి సారించనున్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అతిపెద్ద ఆదాయ వనరుగా తలమానికంగా ఉన్న సింగరేణిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనతో బొగ్గు బ్లాకుల వేలం పాటను సిపిఐ పూర్తిగానిరసిస్తుంది. జూన్ ఐదు నుంచి చేపట్టనున్న ఆందోళనలకు కార్యకర్తలను సన్నద్ధం చేయడంతో పాటు ఆందోళనకు ఒక ప్రణాళికను ఈ సమావేశంలో నిర్ణయించనున్నారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద చర్యలు బిజెపి వైఖరి ని చర్చించి ప్రజా చైతన్యం కోసం కార్యక్రమాలను రూపొందించే అవకాశం ఉంది. అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను -అధిగమించేందుకు ప్రతి సమస్యను పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే మార్గంలో అనుసరించాల్సిన వ్యూహాలనుఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. పార్టీ నిర్మాణం, విస్తృతి పైన ప్రత్యేక దృష్టి సారించనున్నారు. మారిన కాల మానఆర్థిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నిర్మాణాన్ని రూపు దిద్దేందుకు విస్తృత స్థాయిలో చర్చ జరిగే అవకాశం ఉంది.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరుల నేతృత్వంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. సమావేశాలు జరిగే సిపిఐ కార్యాలయం, ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఎర్ర జెండాలు, తోరణాలతో అలంకరించారు.

## జూలై 4న దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా

# ఖమ్మంలో జరుగు సదస్సును జయప్రదం చేయండి

### అవునూరి మధు, కే గోవర్ధన్ ల పిలుపు



ఖమ్మం ఆర్సి,జూన్27(జనంసాక్షి)
భూమి భక్తి విముక్తి కొరకు సాగుతున్న పోరులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాత్ర అమోఘమైనది అందులో భాగంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వివరిస్తూ దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడి అమరుడైన తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఖమ్మం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవు నూరి మధు మాట్లాడుతూ బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న తెలంగాణ మట్టి మనుషులు 1946 నుండి 1952 వరకు రాచరికం భూస్వాముల క్రూర దోపిడి పాలనపై నిప్పులు మరిపించిన మహోత్ర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం, చరిత్రలో ఆజారామమైంది. ఆ పోరాటాల వారసత్వంలో కొనసాగటమే నేటితరం కమ్యూనిస్టుల కర్తవ్యంగా భావించి ఆ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలో జులై 4 తారీఖు నాడు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రెండు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు తెలిపారు. ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ హాలులో జరిగిన ఉభయ పార్టీల రాష్ట్ర నాయకులు నిర్వహించిన విలేకరుల ప్రెస్ మీట్ లో అవునూరి మధు మాట్లాడుతూ భారతదేశంలో భూమి సమస్య అతి కీలకమైనదని దానిని పరిష్కరించకుండా భారత సమాజంలో సమానత్వం సాధ్యం కాదని తెలిపారు.అర్ధ వలస, అర్ధ భూస్వామ్య సమాజంలో వ్యవసాయానికి విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామ్య విప్లవం విజయవంతం కావాలంటే విడి విడిగా ఉన్న విప్లవకారుల ఐక్యతనే నేటి జరూర్ కర్తవ్యం గా ముందుకు వచ్చిందని అన్నారు. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ మాట్లాడుతూదేశంలో, రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం, విద్యా, అవినీతి అనారోగ్యం, ఆకలి చావులు, ఆత్మహత్యలు కొనసాగుతున్న ఈ సమాజంలో ప్రజల కోసం గత 50 ఏళ్లకు పైగా ప్రాణాలకు తెగించి పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవకార్లు ఒకే పార్టీగా ఐక్యం కావలసిన అవసరం ఉందని తెలిపారు.దేశంలో, రాష్ట్రంలో మతోన్మాదం కార్పొరేట్ శక్తులు జమిలీగా అన్ని రంగాల్లో దోపిడిని తీవ్రం చేస్తూ ప్రజలను ఊచ కోతలు కోస్తున్న సందర్భంలో రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమజీవులను సంఘటిత పరిచి వారి దయనంధిక పోరాటాలకు పురోగమింపజేయాలని పిలుపునిచ్చారు.ఈ సమాజంలో ఉభయ రాష్ట్రాల రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, పరకాల నాగన్న, ఎం శ్రీనివాస్, ఏం డేవిడ్ కుమార్, తుపాకుల నాగేశ్వరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, వెంకట్ రామిరెడ్డి, ఐ వెంకన్న, ఎం గిరి, ఖాసిం, సురేష్ , వై ప్రకాష్ , వై జానకి, సుభహాను, సుదర్శన్, ఏ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## భూముల రిజిస్ట్రేషన్ ధరలను పెంచే నిర్ణయాన్ని ఆపాలి గోకినేపల్లి వెంకటేశ్వరరావు

ఖమ్మం అర్బన్,జూన్27(జనంసాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నుండి వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ ధరలను పెంచాలని నిర్ణయం తీసుకోవడాన్ని తక్షణమే విరమించుకోవాలని సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు.వ్యవసాయేతర భూముల ధరలను పెంచడం వలన సామాన్య, మధ్యతరగతి, చిరోద్యోగులు భరించలేరని, భారాలు మోపడం సరికాదని ఆయనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలు గడిచినాయని 6 గ్యారంటీలలో మహిళలకు నెలకు రెండూవేల ఐదువందలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు నోచుకోలేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకుఉచిత మోటారు బైక్ లు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను అమలుకు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య మానవులు భరించలేని స్థితిలో ఉన్నారన్నారు.ప్రైవేట్ పాఠశాల్లో వసూళ్లు చేస్తున్న అధిక ఫీజులను ప్రభుత్వం అరికట్టాలన్నారు.

## నీట్ పేపర్ లీకేజిపై సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..

**-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్.బసీరుద్దీన్**

రఘునాధపాలెం ,జూన్27(జనంసాక్షి)
దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన నీట్ పేపర్ లీకేజిపై కుంభకోణంపై సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ, యన్.టీ.ఏ నీ రద్దు చేయలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్.బసీరుద్దీన్ డిమాండ్ చేశాడు. ఖానాపురం హవేలీలోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్ లో డి.వై.యఫ్.ఐ రఘునాధపాలెం మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేపర్ లిక్ కావడం వల్ల 24 లక్షల మంది విద్యార్థులు,తల్లితండ్రులు భయాందోళనలో ఆవేదనలో ఉన్నారని,పార్లమెంట్ సమావేశాలలో మోడీ నీట్ స్కామ్ పై స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కామ్ నీ ప్రకదారి పట్టించి, బీజేపీ నాయకులు చేసిన అవినీతిని బయటకు రాకుండా మోడీ జేబు సంస్థ అయిన సీబీఐ కి అప్పజేపారని, వెంటనే సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ, యన్.టీ.ఏ నీ రద్దు చేయలని, రాష్ట్ర ప్రభుత్వాలకు నీట్ నిర్వహణ ఇవ్వాలని,దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశాడు. అనంతరం డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ మాట్లాడుతూ డ్రక్స్ మాఫియాపై యువత తిరగబడాలనీ,ఖమ్మం జిల్లా వ్యాప్తంగా డ్రక్స్ నిర్మూలనకై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,యువజన సమస్యలపై డి.వై.యఫ్.ఐ సర్వేలు కొనసాగుతున్నయని,జిల్లాలో ఉన్న యువత పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి.శ్రీనివాస్,జిల్లా నాయకులు రావులపాటి.నాగరాజు,మండల అధ్యక్ష,కార్యదర్శులు షేక్. షరీఫ్,నరేష్,నాయకులు షేక్.ఇమామ్, అబ్దుల్,ఝూన్సి,రాహుల్,సురేష్ తదిరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లెఫ్టినెంట్ అరవింద్ చౌహాన్ కు ఘనంగా సన్మానం

**నిరంతరం సాధన ద్వారా రాని పనిని పట్టుదలతో పట్టు సాధించవచ్చు**

**నేటి పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థి దశలోనే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**



**దేవరకొండ జూన్ 27 జనంసాక్షి :** దేవరకొండ పట్టణంలో 30 సంవత్సరాల క్రితం స్థాపించిన మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం సేయింట్ మేరీస్ హై స్కూల్లో విద్యను అభ్యసించి ఇండియన్ ఏవియేషన్ మిలిటరీ పైలెట్ లెఫ్టినెంట్ గా పదోన్నతి పొందిన అరవింద్ చౌహాన్ కి మరియు తనను ఇంత గొప్ప స్థాయికి ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు బల్ల నక్షత్రంకు దేవరకొండ బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతం మండలంలోని గన్య నాయక్ తండకు చెందిన నేనావత్ కుమార్ - బుజ్జి పుణ్య దంపతుల కుమారుడు నేనావత్ అరవింద్ చౌహాన్ లెఫ్టినెంట్ పదోన్నతి పొందడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. పట్టణంలోని అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పిల్లలను క్రమశిక్షన పరంగా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా చైతన్యం చేస్తు ఎందరో విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఈ పాఠశాల విద్యార్థులు దేశానికి, ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని కోరారు. అరవిందు చౌహాన్ ఉద్యోగ బాధ్యతతో పాటు సమాజానికి సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు. పెద్ద లక్ష్యాలను చిన్నచిన్నవిగా విడగొట్టాలని దీన్నే థింక్ బిగ్ బిగ్ స్టార్ట్ స్మాల్ అంటారని అన్నారు. సక్సెస్ కి సీక్రెట్ ప్రాక్టీస్ మాత్రమే అని అందుచేతనే పెద్దలు సాధన చేయవురా సాధ్యం కానిది లేదు రా అని అంటారని అన్నారు. తదనంతరం ప్రిన్సిపల్ బల్లా నక్షత్రం మాట్లాడుతూ సమాజంలో ఉండే ప్రతి ఒక్కరు ఎలా ఉండాలి, ఒక ఉన్నతమైన ఆశయాల కోసం లక్ష్యాల కోసం ఎలా ముందుకు వెళ్లాలి, అనే విషయాన్ని వెల్లడించారు. నేటి పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థి దశలోనే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ముందుకు సాగితే ఎలాంటి విజయాలైన కూడా సాధించగలము అని తెలిపారు. పనులు వాయిదా వేసే తత్వానికి స్వస్తి చెప్పలని, ముందు చూపుతో ముందడుగు వేస్తూ భవిష్యత్తు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లెఫ్టినెంట్ అరవింద్ చౌహాన్ విద్యార్థుకు పలు సూచనలు చేస్తూ చిన్నతనం నుండే పని పట్ల అంకిత భావంతో, క్రమబద్ధమైన అభ్యాసం, నిరంతరం కృషితో దేనికైనా సాధించగలరని తెలిపారు. విద్యార్థులు తమ తమ లక్ష్యాలను భుజస్కందాల మీద వేసుకొని కఠోరమైన శ్రమతో పనిచేయాలని, కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, కూరెళ్ల కృష్ణచారి, ముసిని సత్యం, వనం శ్రీనివాసులు, గౌరోజు బ్రహ్మాచారి, కొర్ర కిషన్ నాయక్ మరియు వనం బుచ్చయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**లేకుంటే నిరవధిక సమ్మె తప్పదు**

**సిహెచ్ లక్ష్మీనారాయణ హెచ్చరిక**



నల్గొండటౌన్, జూన్ 27(జనంసాక్షి) నల్గొండ జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలో 5 నుండి 12 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారం కోసం భారీ కలెక్టరేట్ ధర్నా చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్, మరియు డిపిఓ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 844 గ్రామపంచాయతీలలో సుమారు 3400 మంది కార్మికులు పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసులు తదితర పనులలో ఎండనక వాననక కష్టపడి పని చేస్తున్న వారికి ఇవ్వాల్సిన కొద్దిపాటి వేతనాలు కూడా5 నెలల నుండి 17నెలల వరకు పెండింగ్ లో ఉన్నాయని దీనితో కార్మికులు అర్ధాకలితో అప్పుల భారంతో బతుకులు ఈడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు ఇవ్వాలని అధికారులను అడిగితే డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారని కడుపులు మాడ్చుకొని పని ఎలా చేస్తారని ప్రశ్నించారు. అధికారులు కార్మికుల తొలగించాలని కుట్రలు చేస్తున్నారని అది ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు పోతాయని ఆశపడ్డ కార్మికులకు వారి సమస్యలు పరిష్కారం కాకపోగా మరింతగా పెరిగాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని, బిల్ కలెక్టర్ కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, యూనియన్ జిల్లా నాయకులుఎండి జహీర్, జి.ఆశీర్వాదం, పి సర్వయ్య, ఏ కోటయ్య, ఇరిగి ఎల్లేష్, ఊరే ప్రభాకర్, ఏర్పుల సైదులు, ఏ యాదమ్మ, ఎర్రఅరుణ, నాంపల్లి నరేష్, పెద్దమ్మ, లింగయ్య, యాదగిరి, బాలమ్మ, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 6న జరగబోయే మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని జయప్రదం చేయండి - వై విక్రమ్



ఖమ్మం, (జనం సాక్షి): పేద, మధ్యతరగతి ప్రజలు హైదరాబాదు వెళ్ళకుండా ఖమ్మంలో జూలై 6న ఖమ్మం మంచికంటి హాల్ లో మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు CPM పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ , CPM నాయకులు వై శ్రీనివాసురావు తెలిపారు. గురువారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో మహిళా వాకర్స్ కు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాష్ ప్రాజెక్ట్స్ వారి సౌజన్యంతో హైదరాబాద్ నుంచి భారీ వాహనం (బస్సు) ద్వారా క్యాన్సర్ నిర్ధారణ చేయబోతున్నట్లు పేర్కొన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్లు , కేవలం 40 సంవత్సరాలు దాటిన మహిళలు మాత్రమే కేన్సర్ టెస్ట్ లు జరుగుతాయి అని తెలిపారు. జూలై 6 శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9866232511, 95736 91669 సెల్ నెంబర్ లను సంప్రదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె వెంకన్న బాబు, నాగేశ్వరరావు, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు

# కారు ఢీ, యువకుడు మృతి

**- తల్లికి ఒక్కడే కొడుకు**

**- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు**



మునగాల, జూన్ 27(జనంసాక్షి): జాతీయ రహదారి 65 పై సూర్యాపేట కోదాడ మధ్యలో తరచుగా జరుగుతున్న ప్రమాదాలలో గురువారం ఒక భయంకరమైన ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదాలకు పెట్టిన పేరుగా ఉన్న ఈ రహదారిలో అనునిత్యం ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది వికలాంగులుగా మారుతూ, అనేకమంది మృత్యువాత పడిన పరిస్థితులు కొల్లలుగా ఉన్నాయి. అదే క్రమంలో మండల పరిధిలోని మాధవరం గ్రామ శివారులో గల గంగమ్మ తల్లి దేవస్థానం సమీపంలో జాతీయ రహదారిపై ఓ కారు అకస్మాత్తుగా వచ్చి ఢీకొనడంతో యువకుడు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. తిమ్మారెడ్డిగూడెం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తుమ్మల సోమలక్ష్మి కుమారుడు నాగరాజు (22) వృత్తిరీత్యా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్టల్ లో వార్డెన్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల తన తల్లి సోమలక్ష్మికి అనారోగ్యంగా ఉండడంతో మునగాలలోని ఓ ప్రైవేటు దవఖానాలో ఆమెను చికిత్స చేయించుకొని ఆమెను అక్కడ నుండి తన గ్రామానికి ఆటోలో పంపించి ఆయన సూర్యాపేట తన విధులు నిర్వర్తించే నిమిత్తమై తన ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళు_న్న క్రమంలో మండల పరిధిలోని మాధవరం గ్రామ శివారులో గల గంగమ్మ తల్లి గుడి వద్ద వెనక నుండి వస్తున్న ఓ కారు అకస్మాత్తుగా వచ్చి బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గంగమ్మ గుడి సమీపంలో ఉన్న కొంతమంది యువకులు 108కు ఫోన్ చేసి పరిస్థితిని తెలియజేయగా 108 సాయంతో హైదరాబాద్ నగరానికి మెరుగైన చికిత్స కోసం తరలిస్తుండగా ఎల్బీనగర్ సమీపంలోనికి వెళ్ళగానే అతను తుది శ్వాస విడిచారని తిమ్మారెడ్డిగూడెం గ్రామస్తులు తెలిపారు. అక్కడి నుండి నేరుగా కోదాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తమై తరలించారు. అనారోగ్య పరిస్థితిలో ఉన్న తల్లికి ఒక్కడైన కుమారుడిని కోల్పోయిన తర్వాత ఆమెకు పూర్తిగా ఆదరణ కరువైంది. వివాహానికి సమీపంలో ఉన్న కుమారుడు ప్రస్తుతం లేకపోవడంతో ఆమె కన్నీటి ప్రవాహం అనేకులను కంటనీరు పెట్టించింది. ఈ పరిస్థితిని విన్న తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి - నందిగామ సైదులు



మునగాల, జూన్ 27(జనంసాక్షి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూన్ 31, జులై 1వ తేదీల్లో జరుగుతున్న కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, పరశురాములు, చిరంజీవి, బాలాజీ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




# 4న దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు అవునురి మధు, కే గోవర్ధన్ ల పిలుపు

ఖమ్మం, (జనం సాక్షి):
భూమి భక్తి విముక్తి కొరకు సాగుతున్న పోరులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాత్ర అమోఘమైనది అందులో భాగంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వివరిస్తూ దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడి అమరుడైన తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఖమ్మం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవు నూరి మధు మాట్లాడుతూ బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న తెలంగాణ మట్టి మనుషులు 1946 నుండి 1952 వరకు రాచరికం భూస్వాముల క్రూర దోపిడి పాలనపై నిప్పులు మరిపించిన మహోత్ర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం, చరిత్రలో ఆజారామమైంది. ఆ పోరాటాల వారసత్వంలో కొనసాగటమే నేటితరం కమ్యూనిస్టుల కర్తవ్యంగా భావించి ఆ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలో జులై 4 తారీఖు నాడుసిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రెండు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునురి మధు తెలిపారు. ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ హాలులో జరిగిన ఉభయ పార్టీల రాష్ట్ర నాయకులు నిర్వహించిన విలేకరుల ప్రెస్ మీట్ లో అవునురి మధు మాట్లాడుతూ భారతదేశంలో భూమి సమస్య అతి కీలకమైనదని దానిని పరిష్కరించకుండా భారత సమాజంలో సమానత్వం సాధ్యం కాదని తెలిపారు. అర్ధ వలస, అర్ధ భూస్వామ్య సమాజంలో వ్యవసాయానికి విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామ్య విప్లవం విజయవంతం కావాలంటే విడి విడిగా ఉన్న విప్లవకారుల ఐక్యతనే నేటి జరూర్ కర్తవ్యం గా ముందుకు వచ్చిందని అన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం, విద్యా, అవినీతి అనారోగ్యం, ఆకలి చావులు, ఆత్మహత్యలు కొనసాగుతున్న ఈ సమాజంలో ప్రజల కోసం గత 50 ఏళ్లకు పైగా ప్రాణాలకు తెగించి పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవకార్లు ఒకే పార్టీగా ఐక్యం కావలసిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మతోన్మాదం కార్పొరేట్ శక్తులు జమిలీగా అన్ని రంగాల్లో దోపిడిని తీవ్రం చేస్తూ ప్రజలను ఊచ కోతలు కోస్తున్న సందర్భంలో రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమజీవులను సంఘటిత పరిచి వారి దయనంధిక పోరాటాలకు పురోగమింపజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమాజంలో ఉభయ రాష్ట్రాల రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, పరకాల నాగన్న, ఎం శ్రీనివాస్, ఏం డేవిడ్ కుమార్, తుపాకుల నాగేశ్వరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, వెంకట్ రామిరెడ్డి, ఐ వెంకన్న, ఎం గిరి, ఖాసిం, సురేష్ , వై ప్రకాష్ , వై జానకి, సుభహాను, సుదర్శన్, ఏ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాల అమలు చేయాలి

మణుగూరు, జూన్ 27 (జనంసాక్షి):
సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సిపిఐ శాసనసభా పక్ష నేత కూనంనేని సాంబశివరావు కి,ఐ ఎఫ్ టి యు నాయకులు వినతి పత్రం అందజేశారు.గురువారం రెవిన్యూ శాఖ మంత్రి మణుగూరు పర్యటన నేపథ్యంలో ఇల్లందు గెస్ట్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సింగరేణి కార్మికుల కారుణ్య నియామకాలలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ న్యాయం చేయాలని అన్నారు.మణుగూరులో కొత్త బొగ్గు గల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీవన స్థితిగతులపై, సింగరేణి కారుణ్య నియామకాలు మణుగూరు మనుగడ పై నాయకులకు వివరించారు. 11 ఏళ్ల క్రితం హై పవర్ కమిటీ సిఫారసు చేసినప్పటికీ ఇప్పటివరకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా తమ జీవితాలు బాగుపడతాయని సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. దీంతోపాటు సింగరేణి కార్మికుల కారుణ్య నియామకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారందరికీ న్యాయం జరిగే దిశగా పాలసీని మార్చాలని మణుగూరు లో కొన్ని బొగ్గు గనులు మూతపడనున్న నేపద్యంలో కొత్త గనుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, సింగరేణిలో అంతర్గత ప్రైవేటీకరణ నిలిపివేయాలని ఆయన కోరారు





సింగరేణి భూ నిర్వాసితులకు సివిల్ , ఓబి కంపెనీలలో స్థానికులకు 80 శాతం ఉపాధి కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు,ప్రసాద్, కట్ట మహేష్, కే శ్రీనివాస్,ఐ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

మణుగూరు, జూన్ 27 (జనంసాక్షి):
మణుగూరు మండలం గుట్ట మల్లారం లోని హనుమాన్ గార్డెన్ లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి దశదిన కార్యక్రమానికి రెవెన్యూ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గురువారం మణుగూరు పర్యటనలో భాగంగా మణుగూరు బాయ్









కూనవరం లో పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య కు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మణుగూరు సింగరేణి కార్మిక సంఘం నాయకులు నామ వెంకటేశ్వరరావు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకుల వినతులను స్వీకరించారు.భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , తీర్మాన్ మల్లన్న. మువ్వా విజయ్ బాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, పాల్వంచ సీనియర్ నేత యడవల్లి కృష్ణ, బాలసాని లక్ష్మీనారాయణ ,చందా లింగయ్య దొర, మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్, ఎస్ రమేష్ ఊకంటి ప్రభాకర్ రావు, వైరా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బానోత్ విజయ్ బాయి, మణుగూరు మండల ప్రింట్ ,ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు నివాళు లర్పించారు.

# ధరణి లో ఉన్న లోటుపాట్లను సరిచేస్తాం తాసిల్దార్ సురేష్..

కూసుమంచి జూన్ 27 ( జనంసాక్షి ) :
ఈనెల 19 నుండి మొదలైన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా నేడు మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రైతు వేదిక నందు రెవిన్యూ మండల తహసిల్దార్ వంకాయల సురేష్ బాబు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగినది ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మొత్తం నాయకన్ గూడెం గ్రామ రెవిన్యూ లో 1158 ఎకరాల విస్తీర్ణం ఉన్నదని దానికిగాను 30 మంది రైతుల నుండి మార్పుల చేర్పుల సంబంధించి దరఖాస్తులు అందినవని వీటికి సంబంధించి పై అధికారుల అనుమతితో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు అదేవిధంగా ప్రభుత్వ భూములకు సంబంధించి ఎవరైనా ఆక్రమించిన లేదా అక్రమంగా కొన్నా లేదా అమ్మినా వారి వద్ద నుండి



ప్రభుత్వం భూమి తిరిగి స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకి పంపిణీ చేస్తామని అట్టి భూమిని ఎంత ఉన్నదో త్వరలో గుర్తిస్తామని గుర్తించిన భూమిని పై అధికారుల ఆదేశానుసారం నిర్ణయం తీసుకుంటామని వీటికి సంబంధించి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు ఇప్పటివరకు మండలంలో మొత్తం 20 రెవిన్యూ మరియు ఆవాసాల సంబంధించిన సదస్సులు నిర్వహించామని మిగతా రెవిన్యూ సదస్సులు కూడా రెవెన్యూ సదస్సుల చివరి తేదీ నాటికి పూర్తి చేసి రైతుల వద్ద నుండి అందిన అన్ని దరఖాస్తులను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ధరణిలో వచ్చిన లోటుపాట్లను గుర్తించి పై అధికారుల ఆదేశానుసారం పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కంచర్ల పద్మా వీరారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు కొమురెల్లి ఆలింగా గోవిందరెడ్డి, కంచర్ల వీరారెడ్డి, గడ్డం గంగయ్య, కంచర్ల కళింగ రెడ్డి, మారోజు బీష్మాచారి, కంచర్ల కృష్ణారెడ్డి, గడ్డం వెంకటరమణ, దేశ బోయిన నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపూడి వీరయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు లింగమూర్తి,, రాములు, సర్వేయర్లు రవి, సత్యం, రికార్డ్ అసిస్టెంట్ నరేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీ జర్పుల తులసీరామ్, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్, వీఆర్ఏ రాము, మరియు గ్రామానికి సంబంధించిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుమతిలు లేని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ స్కూల్ ని తక్షణమే మూసివేయాలి

## కేశబోయిన మురళీకృష్ణ



కోదాడ టౌన్ జూన్ 28 ( జనంసాక్షి )
కోదాడ పట్టణంలోని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ స్కూలు తక్షణమే మూసి వేయాలని పలు విద్యార్థి సంఘాలు ధర్నా చేశాయి. తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ (టిఎస్ఏ)రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు టిఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,సూర్యాపేట జిల్లా ఇన్చార్జి మురళీకృష్ణ అధ్యక్షతన పలు విద్యార్థి సంఘాలు పాఠశాల ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశబోయిన మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా బుక్స్ యూనిఫార్మ్స్ అమ్ముచున్నారు. అంతే కాకుండా మా పాఠశాలలో సిబిఎస్ సిలబస్ కలదని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అత్యధిక ఫీజులు దండుకుంటు న్నారని అన్నారు. ఈ పాఠశాలకు సిబిఎస్ సిలబస్ కు అనుమతి లేదని కానీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి డబ్బులు దండుకుంటు న్నారని అన్నారు. పాఠశాల అనుమతులన్నీ న్యూ విజన్ తో ఉంటాయి కానీ విద్యార్థులకు అమ్మే బుక్స్,కోట్,టై బెల్టు, యూనిఫామ్ ఇతరత్రా అన్ని ఏకశిలా పాఠశాల పేరు మీద ముద్రించి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. కావున అలాంటి పాఠశాలలను తక్షణమే మూసివేయాలని పలు విద్యార్థి సంఘాలు ధర్నా చేస్తున్నాయి. విషయాన్ని తెలుసుకున్న ఎంఈఓ సలీం షరీఫ్ పాఠశాలకు చేరుకొని బుక్స్,యూనిఫామ్ అమ్ముతున్న రూమ్ లకు తాళాలు తీయించి రూములలో ఉన్న బుక్స్ యూనిఫార్మ్స్ ఇతరత్రా వాటిని పరిశీలించి వీటిని ఎలాంటి విక్రయాలు జరపవద్దని రెండు రూములకు తాళాలు వేసి సీల్ వేసి సీజ్ చేసినారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మేకల వీరబాబు, కాసాని వెంకటేష్,మేకల వీరేష్,పందిటి నవీన్ కుమార్,గుండా రామిరెడ్డి,నమృత్ లు పాల్గొనడం జరిగింది.

# నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవి బాధ్యతలు..

నేరేడుచర్ల (జనంసాక్షి):
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బెల్లంకొండ విజయలక్ష్మి తో పాటు డైరెక్టర్లు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్ గా తాళ్ళ సురేష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లుగా కొడాలి మట్టయ్య, యల్లంచెరువు బాల్ రెడ్డి, షేక్ బాల సైదా,నల్లమల్ల రాజేష్,మచ్చ శ్రీను, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణ, సైది రెడ్డి, సంజీవ్ రెడ్డి,శ్రీను,వినయ్ కుమార్,సోమయ్య లు, బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ పాలక వర్గానికి,పలువురు ప్రజప్రతినిధులు,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడు చర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోణతం చిన వెంకట్ రెడ్డి,పాలక వీడు మండల అధ్యక్షుడు సుబ్బారావు,పాలక వీడు ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్,నేరేడుచర్ల జెడ్పిటిసి రాపోలు నరసయ్య,కాంగ్రెస్ నాయకులు మలోత్ మోతీలాల్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ఆర్గానిక్ వ్యవసాయం పోషిస్తుంది..

### రసాయన ఎరువుల వాడకం తగ్గించడం ద్వారా ప్రజల ఆరోగ్యాలని కాపాడుకోగలుగుతాం..

### -సేవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ మూల కృష్ణ

భూదాన్ పోచంపల్లి, జూన్ 27(జనం సాక్షి):
ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పంటలు కూరగాయల పెంపకం చేయాలని తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ఆర్గానిక్ వ్యవసాయం పోషిస్తుందని సేవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ మూల కృష్ణ అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి మండలం, జలాల్పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సాయి లక్ష్మి అధ్యక్షతన జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. జీవ ఎరువుల వాడకం ద్వారా భూమిని సారవంతం చేసి అధిక దిగుబడిని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రసాయన ఎరువుల వాడకం తగ్గించడం ద్వారా ప్రజల ఆరోగ్యాలని కాపాడుకోగలుగుతామని అన్నారు. సాంకేతిక అదునాతన పనిముట్లు వాడడం వలన రైతు మీద పని భారం పడకుండా కూలీల ఖర్చులు తగ్గించగలుగుతామని, జీవ ఎరువులు ఎలా తయారు చేయడం అనేది ప్రాక్టికల్ గా చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు విద్యార్థులు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.





# దండోరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షుడు పల్లెటి లక్ష్మణ్

మేళ్లచెరువు (జనం సాక్షి)
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు వచ్చేనెల జులై ఏడో తారీఖున జరగబోయే మాదిగ దండోరా రథోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది. మేళ్లచెరువు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు యామపంగి గురుస్వామి మాదిగ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమం మొదలై జులై 7 కి 30 వసంతాలు పూర్తి చేసుకునే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో దండోరా రజిత ఉత్సవాలనే ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సాధనగా ఏర్పడిన మాదిగ దండోరా ఉద్యమం ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు దండోరా ఉద్యమం కోసం ఎంతోమంది మాదిగలు జీవితాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. దండోరా ఉత్సవాలకి ఈ మండలంలో అన్ని గ్రామాల నుండి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు విజయభాస్కర్ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ యామపంగి కరుణాకర్ ఉపేందర్ కిషోర్ సంపత్ నాగరాజు వంశి సందీప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక అతిధి అధ్యాపకులు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్ నగర్, జూన్ 27 (జనంసాక్షి):
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి తాత్కాలిక అతిధి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భీమార్జున్ రెడ్డి తెలిపారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్ లో 0 1 ఖాళీ ఉన్నదని పీజీలో 55% ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పిహెచ్డి, నెట్, సెట్ బోధనా అనుభవం కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు జులై 5వ తేదీ లోపు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో నేరుగా సమర్పించాలని తెలిపారు. ఈ నియామకాలు కమిషనర్, కళాశాల విద్య వారు జారీచేసిన ఉత్తర్వులకు లోబడి ఉంటాయని తెలిపారు.

# విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

రామన్నపేట, జూన్ 27 (జనంసాక్షి)
రామన్నపేటలో జులై 27,28 తేదీల్లో జరిగే సిఐటియు జిల్లా విద్యా,వైజ్ఞానిక,రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల జయప్రదానికై ఆహ్వాన సంఘం సమావేశం గొరిగె సోములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లేషం హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్ మూలంగా వంద మంది ఉంటేనే యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలనే నిబంధన మూలంగా అసంఘటిత కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయకుండా కుట్ర చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు,మెడికల్ ఎంప్లాయిస్ ,అంగన్ వాడీ టీచర్లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు. లేబర్ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న క్లైమ్ లను పూర్తి చేసి ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించేందుకు,ప్రస్తుత రాజకీయ అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించేందుకు రామన్నపేటలో సిఐటియు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్ట యాదమ్మ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాష,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లల పెంటయ్య,ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,బత్తుల దాసు,బందెల భిక్షం,రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు,నకిరేకంటి రాము,వేములసైదులు,భూడిద భిక్షం,గొరిగె మల్లేష్,పిట్టల శ్రీను,బైకాని నర్సింహ్మ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయండి..

## ఎర్ర అఖిల్ కుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్  తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి..



తుంగతుర్తి జూన్ 27 (జనంసాక్షి):
జులై 4న నియోజకవర్గం కేంద్రమైన తుంగతుర్తిలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలో.బహిరంగ సభ పోస్టర్స్ నూ ఆవిష్కరించి మాట్లాడారు. .ఈ సందర్భంగా  మాట్లాడుతూ నాటి నిజాం పాలనలో ఖాసీం రిజ్వీ సైన్యం అండదండలతో గ్రామాలలో దొరలు, పెత్తందారులు దేశముఖ్లు పరిపాలనపరంగా ప్రజలను ఎంతో హింసలకు గురి చేసేవారు అన్నారు. రకరకాల పన్నుల పేరుతో, శిస్తులు వసూలు చేస్తూ ప్రజలను నానారకాల హింసలు పెట్టేవారన్నారు.ఎవరైనా ఎదురు తిరిగితే గడీలలో వేసి గొడ్డును ను బాదినట్టు బాదేవారని అన్నారు. ప్రజల మానప్రాణాలకు రక్షణ లేదు అన్నారు.నాట్లు వేసే మహిళా కూలీలను నగ్నంగా బతుకమ్మలను ఆడించడం ఆనాటి దొరలకు ఒక దర్పంగా ఉండేది అన్నారు. ఇలాంటి హింసలకు, పంటల దోపిడీలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వలలో ఆనాడు గుతపల సంఘాలు వెలిశాయన్నారు. వాటి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సంఘాలు వెలిసి గ్రామాలకు కాపలాదారులుగా ఉంటూ పంటలను రక్షించుకునేవారు. ఈ క్రమంలో విసునూరు దేశముకు వ్యతిరేకంగా, కామ్రేడ్ దొడ్డి కొమురయ్య నాయకత్వంలో  పెద్ద ఊరేగింపు జరుగుతుండగా విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి జరుగుతున్న ఊరేగింపు పై విచ్చలవిడిగా కాల్పులు జరపడంతో ఆ కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అమరత్వం పొందాడు అన్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో పల్లెలన్నీ ఎరుపెక్కి 3000 గ్రామాలలో ఎర్రజెండా ఎగరవేసి గ్రామ స్వరాజ్యాలు సాధించుకున్న ఘనత సంఘానికి ఉందన్నారు  ఆనాటి వీరుల త్యాగాలు, పోరాటాలు విజయాలు ఈనాటి యువతరానికి తెలియజేసి, నాటి ఉద్యమ స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న దుష్ట రాజకీయాలకు వ్యతిరేకంగా యువతను,ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టు విప్లవ పార్టీలపై ఉందన్నారు. అందులో భాగంగానే జూలై 4వ తేదీ తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే ర్యాలీ మరియు బహిరంగ సభలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య  జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల దుర్గయ్య, పివైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరశురాం, ఇఫ్టు నాయకులు మామిడి సుధాకర్, కమటం బిక్షం, ఎరసాని అంజయ్య,పిడిఎస్యు నాయకులు విజయ్ రెడ్డి, ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్  జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.





# ధరణి ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

నల్లగొండ బ్యూరో, జూన్ 27, (జనం సాక్షి)
ధరణి ,ప్రజావాణి  ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అయన దామరచర్ల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ధరణి దరఖాస్తుల పరిష్కారంతోపాటు, ప్రజావాణి పిటిషన్ల పరిష్కారాన్ని పరిశీలించారు ధరణిలో దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.%శ్రీ% అంతేగాక తహసిల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సంరక్షించడంలో తహసిల్దార్  చొరవను అభినందించారు. ముఖ్యంగా ఆరు కోట్ల రూపాయల విలువ చేసి ప్రభుత్వ భూమి చుట్టూ కంచవేసి రక్షణ చర్యలు చేపట్టడం పట్ల ఆయన అభినందించారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, దామరచర్ల తాసిల్దార్ జవహార్ లాల్ తదితరులు ఉన్నారు.

# పంచాయతీ రాజ్ లో మూడంచెల పద్ధతి ప్రవేశపెట్టాలి..

## తాటికొండ సీతయ్య... మాజీ ఎంపీపీ



తుంగతుర్తి జూన్ 27 (జనం సాక్షి)
రాష్ట్రంలో ఎంపీటీసీ .ఎంపీపీ. జెడ్పి చైర్మన్ ల పదవి కాలం ఈ వారం లో ముగుస్తునందున తిరిగి ఎన్నికలు నిర్వహించే నాటికి ఇప్పుడున్న. పంచాయతీరాజ్ చట్టంలో అయిద%శీ%చేలా వ్యవస్థ ను రద్దుచేసి ముడంచేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇట్టి ఎన్నికలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించే విధంగా కేంద్ర.. రాష్ట్ర ప్రభు త్వాలు చెర్యలు చేపట్టాలి అని అన్నారు. మున్సిపల్.. సింగిల్ విండో చైర్మన్ లను సైతం ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానాన్నే ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి అని అన్నారు. దీనివల్ల ప్రత్యక్ష ఎన్నికల ద్వారా కొంత మేరకు పార్టీ ఫిరాయింపులను నివారించి ప్రజలకు సరియైన పాలన అందించ వచ్చని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా..

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి..

యువతుర్తి జూన్ 27 (జనం సాక్షి)
పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని కార్యకర్తలకు ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ కే సయ్యద్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి మాట్లాడారు.అలాగే మండల కేంద్రంలోని షేక్ లాల్ కుమారుడికి తలకు శస్త్ర చికిత్స జరిగింది వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, అక్కినపల్లి రాములు,ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, ఎస్కే హుస్సేన్, నారాయణదాసు వెంకన్న, అఫ్జల్, ఎండి జిలాని, వంశీ, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, జూన్ 27(జనం సాక్షి ):
పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గం చైర్మన్ తడక రమేష్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లోని  ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోచంపల్లి ఆర్బన్ బ్యాంక్ చైర్మన్ గా పదవి చేపట్టిన తడక రమేష్ ను అభినందిస్తూ సాలువతో సన్మానించి నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, రాపోలు వేణు, ఏలే హరి శంకర్, కొండమడుగు ఎల్ల స్వామి, కర్నాటి భార్గవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, నాయకులు కుడికాల బాల నరసింహ, కొట్టం కరుణాకర్ రెడ్డి, గుండు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి శోభాయాత్ర

హుజూర్ నగర్, జూన్ 27 (జనంసాక్షి):
పట్టణంలోని శ్రీ గోదా పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామిని  మట్టపల్లి రోడ్డు నుండి స్వామివారిని పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు అంగరంగ వైభవంగా గురువారం శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో సూర్యప్రభ, గరుడ, చంద్రప్రభ, కల్పవృక్ష , సింహ , గజ,  శేష హంస మొదలగు వాహనముల మీద శ్రీవారు అమ్మవారు ఆల్వార్లు ను నగర వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో విశేష అభిషేకాలు , చక్రస్నానం, తీర్థప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం , పుష్పయాగం, స్వామివారికి అమ్మ వాళ్లకు పవళింపు సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అయినవి.  ఈ కార్యక్రమానికి ఆలయ అధ్యక్షుడు పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి , గౌరవ అధ్యక్షుడు దేవర రవీందర్ రెడ్డి , ముసుగుల నర్సిరెడ్డి , భక్తులు పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థులకు వైద్య పరీక్షలు..

తుంగతుర్తి జూన్ 27 (జనం సాక్షి)
విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని రావుల పెల్లి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన వసతి గృహంలో విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా వ్యాధి విద్యార్థులకు సోకే విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిషనర్. తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరసింహాచారి. వసతి గృహ సంక్షేమ అధికారి సాయిరాం తదితరులు పాల్గొన్నారు



## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో కంచర్ల సత్తయ్య కు ఆర్థిక సహాయం

### కాన ప్రతినిధులకు కేజీ కేఎస్ అభినందనలు



రామన్నపేట, జూన్ 27 (జనంసాక్షి) మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన కంచర్ల సత్తయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడికి సంబంధించిన వివరాలు రామన్నపేట మండల ఎక్సైజ్ ఎస్సై శంకర్ ద్వారా కేజీ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ రాములు తెలుసుకున్నారు. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు వారి కుటుంబానికి 20,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. గీత సంఘం నాయకులు సత్తయ్యను పరామర్శించి మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని కాన స్థానిక వాలంటీర్లతో కలిసి గురువారం అందజేశారు. ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసినందుకు కానా సంస్థని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతి స్వామి, ఎక్సైజ్ ఎస్సై శంకర్, ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు, కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు పల్లం స్వామి, వలిగొండ సొసైటీ అధ్యక్షులు కొండూరు అంజయ్య, సర్నేని గూడెం అధ్యక్షులు గంగాదేవి జమ్మయ్య, కేజీ కేఎస్ జిల్లా నాయకులు కూనూరు మల్లేశం. నీల రాజు ఎక్సైజ్ సిబ్బంది అనిల్ కుమార్, నరసింహులు, సోని తదితరులు పాల్గొన్నారు.

## ఏ యన్ ఎం, ఉద్యోగ పదవి విరమణ

### కరోన కష్ట కాలం లో గ్రామ ప్రజలకు చేసిన వైద్య సేవలు అభినందనీయం

### పెన్ పహాడ్ జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య

### ఎంపీడీఓ వెంకటేశ్వర రావు



పెన్ పహాడ్, జూన్ 26 (జనంసాక్షి) : విధి నిర్వహణ లో అందరి మన్ననలు అందుకొని ఉద్యోగ పదవి విరమణ పొందిన అనంతారం సబ్ సెంటర్ లో ఏ యన్ ఎం గా విధులు నిర్వహిస్తున్న జానమ్మ ను గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి పట్టు చీరె అందజేశారు, జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణ లో భాగంగా కరోన కష్ట కాలంలో సొంత ఆరోగ్య లను సొంత కుటుంబ సభ్యులను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ పొందడం తప్పదని అన్నారు, జానమ్మ దాదాపు 30 సంవత్సరాలు వైద్య సేవలు అందించారు, వారి సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు, పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ డాక్టర్ స్రవంతి, చంద్రశేఖర్, ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, మంగమ్మ మంగమ్మ, వెంకటరమణ,ఆశ సబితా, శ్రీలక్ష్మి, జానీభేగం, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ నూతన విద్యా విధానాన్ని అంగన్వాడీలకు శిక్షణ..



భూదాన్ పోచంపల్లి, జూన్ 27(జనం సాక్షి): జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరిస్తూ ఏ విధంగా అంగన్వాడిలు 3 నుండి 6 సంవత్సరల లోపు స్కూల్ పిల్లలకు విద్యాబోధన చేయించాలి అనే విషయం పై ఈ నెల 24 నుండి 26 వరకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఏసిడిపిఓ రమ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నారాయణగిరి అంగన్వాడి కేంద్రంలో గురువారం రోజున జాతీయ నూతన విద్యా విధానాన్ని గురుంచి అంగన్వాడీలకు శిక్షణ పూర్తయినా సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిడిపిఓ రమ, మండల సూపర్వైజర్ ఆర్ పద్మ, ఎం శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ చిన్నారులకు ఆటపాటలతో, సృజనాత్మకత కథలతో, చిన్నచిన్న ఆటలతో, పజిల్స్ మరియు వివిధ రకాల ఆటలతో ఏ విధంగా పిల్లలకు మేధావికాసాన్ని, మానసిక నైపుణ్యాన్ని శరీరక ఎదుగుదలని పెంచాలన్నదనిపై శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం

**అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగింది..**

**ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్లాగ్ అవ్వకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలి**

**బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



కొండమల్లేపల్లి జూన్ 27 జనం సాక్షి : ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్ తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని ఆయన గుర్తు చేశారు.టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 9210 టీచర్ పోస్టుల భర్తీకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని ఆయన తెలిపారు. -మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర ఆలకించకపోవడం శోచనీయం అని ఆయన అన్నారు. నిరుద్యోగులకు నష్టం జరగకుండా ఉండాలని, ఒక్క పోస్ట్ కూడా మిగిలిపోవద్దనే లక్ష్యంతో ఉన్నత హోదా పోస్టుల నుండి ప్రారంభించి కింది స్థాయి పోస్టుల వరకు ఫలితాలు వెల్లడించి భర్తీ చేయాలని నిర్ణయించింది,అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగింది అని,దీనివల్ల దాదాపు 2500 పైగా టీచర్ పోస్టులు మిగిలిపోయి, అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్లాగ్ అవ్వకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

### ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి..

### గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ శాసనమండలి చైర్మన్



దేవరకొండ జనం సాక్షిజూన్ 27

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. దేవరకొండ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ అష్టదశ వార్షికోత్సవాలు ముఖ్య అతిథిగా పాల్గొని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, షిరిడి సాయిబాబా దేవాలయ చైర్మన్ ఇల్లెందుల శ్రవణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వర్ర దేవేందర్ నాయక్, గార్లపాటి జితేందర్ గుప్తా, పానుగంటి మల్లయ్య, ఇల్లందుల బుచ్చి రాములు, చిలువేరు చంద్రమౌళి, ఇమ్మడి భద్రయ్య, చీదెళ్ల వెంకటేశ్వర్లు,వాస వెంకటేశ్వర్లు, గార్లపాటి దామోదర్, రామాచారి, అల్వాల్ రెడ్డి, యచ్చా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని వారి అనుమతులు రద్దు చెయ్యాలి - డివైఎఫ్ఐ డిమాండ్

హుజూర్ నగర్, జూన్ 27 (జనంసాక్షి): ప్రభుత్వ నిబంధనలకు విరుదంగా నడుస్తున్నా స్కూల్స్, కాలేజీ, ప్రైవేట్ హాస్పిటల్ లు హోటల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించని వారి అనుమతులు రద్దు చెయ్యాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్ డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ పట్టణంలో ప్రైవేటు స్కూల్స్, కాలేజీ , హాస్పటల్లో ఫైర్ పరిమిషన్ లేకుండా నడుస్తున్నదున ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే చిన్న పిల్లలు, విద్యార్థులు, పేషెంట్లు ప్రాణాలకి ఇబ్బందులు కలుగుతాయని కావున విటన్నిటి మీద విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వారి అనుమతులు రద్దు చేయాలన్నారు. అనంతరం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ పట్టణంలోని పలు స్కూళ్లలో, పలు హాస్పిటల్ లో కూడా రోజు 10 ల సంఖ్య లో పేషెంట్లు వస్తు పోతూ ఉంటారు. కావున ఎలాంటి నిబంధనలు పాటించని స్కూల్స్, కాలేజీ, హాస్పటల్ ల, సినిమా హాల్స్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు గోల్చి అబ్బురాం తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండువగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం

**అంగరంగ వైభవంగా ముగిసిన వార్షికోత్సవం**

**పండుగ వాతావరణాన్ని కల్పించిన షిరిడి సాయిబాబా దేవాలయం**



దేవరకొండ జనం సాక్షి జూన్ 27 దేవరకొండ పట్టణంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నేటికీ 18 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, దేవరకొండ భక్తజన కోటి సమక్షంలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. షిరిడి సాయిబాబాకి అభిషేకం, హోమం, లక్షపుష్పార్చన, మహామంగళహారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వార్షికోత్సవం సందర్భంగా షిరిడి సాయిబాబా దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి, కార్యక్రమాన్ని ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ సభ్యుల తరపున అభినందనలు తెలిపారు.

